

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ గోదావరి జిల్లా

బుధవారం,7 మే 2025

8 పేజీలు


### రోడ్డు ప్రమాదాల నియంత్రణకు

# కార్యాచరణ ప్రణాళిక..

- జాతీయ రహదారిపై అనధికార దాబా ,హెూటల్స్ నియంత్రించాలి
- అనుమతిలేని చోట పార్కింగ్ చేయకుండా హైవే పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలి
- రహదారి భద్రతా కమిటీలో మంత్రి పార్థసారధి,ఎంపీ మహేష్,కలెక్టర్,ఎస్పి,ఎమ్మెల్యేలు





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జాతీయ రహదారిపై ప్రమాదాలకు గల కారణాలను విశ్లేషించి వాటి నియంత్రణకు వెంటనేఅధికారులుకార్యాచర ప్రణాళిక రూపొందించాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అధికారులకు ఆదేశాలుజారీచేశారు.స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో మంగళవారం జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశంలో మంత్రి సమీక్షించారు. ఈసందర్భంగా మంత్రి పార్థసారధి మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో ముఖ్యంగా జాతీయ రహదారిపై ప్రమాదాల కారణంగాఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని,ఇదిచాలా బాధాకరమన్నారు. ఏలూరు జిల్లాను రహదారి ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రమాదాలను నియంత్రించేందుకు ప్రతీ ఒక్కరూ కలిసిరావాలన్నారు. జాతీయ రహదారిపై అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన దాబా ,హెూటల్స్, అనుమతి లేని ప్రదేశాలలో భారీ వాహనాల పార్కింగ్, వాహనాల అతివేగం, తదితర కారణాలతో ప్రమాదాలు సంభవిస్తున్నాయని, వీటిని నియంత్రించడం ద్వారా ప్రమాదాలను నివారించేలా సంబంధితశాఖల అధికారులుసమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు.కలపర్రునుండి గుండుగొలను వరకు జాతీయ రహదారిపై సర్వీస్ రోడ్లులేని ప్రదేశాలలో సర్వీస్‌రోడ్లుఏర్పాటుకుచర్యలు తీసుకోవాలని జాతీయ రహదారుల అధికారులను మంత్రి ఆదేశించారు. పార్లమెంట్

- తరువాయి 2లో..

### రైతులు ఆందోళన చెందాల్సిన

# అవసరం లేదు





- అకాల వర్షాల వలన నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం
- పరిమితికి మించి ఉమ్మడి ప.గో.జిల్లాల్లో ధాన్యం సేకరణకు అనుమతులు
- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

**భీమవరం,మేజర్‌న్యూస్ :** పశ్చిమగోదావరి జిల్లా భీమవరం కలెక్టర్ కార్యాలయంలోని వశిష్ట సమావేశం మందిరం నందు మంగళవారం మంత్రి నాదెండ్ల మనోహర్ పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల ప్రజా ప్రతినిధులు,జాయింట్ కలెక్టర్లు, రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించి రైతుల నుండి రబీ ధాన్యం సేకరణలో ఎదురౌతున్న సమస్యలపై సమీక్షించి ఆదేశించారు. సమావేశాన్ని పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రారంభించి ఆదివారం కురిసిన వర్షాలవల్ల ధాన్యం తడిసి రైతులు ఆందోళన చెందుతున్న అంశాలను మంత్రికి వివరించారు. అనంతరం ఉభయపశ్చిమగోదావరిజిల్లాల జాయింట్ కలెక్టర్లు ఇప్పటి వరకూ తమతమ జిల్లాలో రబీ ధాన్యంసేకరణ ప్రగతినిపవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించగా,ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి రైతులు, మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయా జిల్లాల ఎమ్మెల్యేలు మంత్రికి వివరించారు.
తొలుత పశ్చిమగోదావరి జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రగతిని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి వివరించినపుడు జిల్లాలో ధాన్యం సేకరణ లక్ష్యం ఆరు లక్షల మెట్రిక్ టన్నులు కాగా ఇప్పటివరకు సుమారు 4,88,225 మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరణ జరిగిందని తెలిపారు.రైతులకు నగదు గడువు లోపుగా 24 గంటల్లోనేజమకావడం జరిగిందన్నారు. శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ

- తరువాయి 2లో..



# సముచిత స్థానం

### కొప్పాడకు చంద్రబాబు హామీ

**అమరావతి, నర్సాపురం, మేజర్‌న్యూస్:** పార్టీ ఆవిర్భావం నుండి ఇప్పటివరకు క్రియాశీలక పాత్ర పోషించి ఇటీవల కాలంలో పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న మాజీ ఏఎంసీ చైర్మన్, అగ్నికుల క్షత్రియ రాష్ట్ర సాధికార కమిటీ కన్వీనర్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్‌కు చంద్రబాబు నుండి పిలుపు వచ్చింది. సోమవారం రాత్రి అమరావతిలోనిపార్టీకార్యాలయంలో మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఎంఏ షరీఫ్, పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మంతెన రామరాజు, నర్సాపురం నియోజకవర్గ ఇన్చార్జిపొత్తూరి రామరాజులతో కలసి ఠాగూర్‌తో చంద్రబాబు మాట్లాడారు.పార్టీ అభివృద్ధి కోసం మీరు చేస్తున్న కృషినాకుతెలుసు.పార్టీ కష్టకాలంలో పనిచేసి అధికారం వచ్చిన తర్వాత దూరంగా ఉండటం మంచిది కాదు. నేనున్నాను.

- తరువాయి 2లో..

### పేదల ఇళ్ళు కూల్చివేత ఆపకపోతే

# ఉద్యమం ఉద్ధృతం





- ఎంతమందికి ప్రత్యామ్నాయం చూపారో బహిరంగ చర్చకు సిద్ధమా ?
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు సవాల్

**భీమవరం,మేజర్‌న్యూస్ :**ఉండి నియోజకవర్గంలో పేదల ఇళ్ళులుదౌర్జన్యంగా బుల్డోజర్లతో కూల్చడాన్ని విరమించుకోకపోతే ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస రావు హెచ్చరించారు.ఉండి నియోజకవర్గంలో పేదలపై జరుగుతున్న దౌర్జన్యాలకు వ్యతిరేకంగా మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో భీమవరం పాతబస్టాండ్ ప్రాంగణంలో పెద్దఎత్తున బహిరంగ సభ జరిగింది. ఈ బహిరంగ సభకు సిపిఎం జిల్లా కార్యదర్శి జే.ఎన్.వి. గోపాలన్ అధ్యక్షత వహిస్తూ రాష్ట్రంలో ప్రభుత్వంపాలన ఒకటైతే ఉండి నియోజక వర్గంలో పాలన మరోలా ఉందన్నారు. ఉండిఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు గద్దెనెక్కిన రోజునుంచి ఏక చత్రాధిపత్యంతో పేదల ఇళ్ళను కూల్చేకార్యక్రమాన్నే చేపట్టార న్నారు.అభివృద్ధి పేరుతో పేదలపైయుద్ధం చేస్తున్నారని మండిపడ్డారు.పేదలకు అండగా ఎర్రజెండా నిలుస్తుందన్నారు. కలసి వచ్చే రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు,సామాజిక సంఘాలను కలుపుకొని ఐక్యపోరాటాలు నిర్వ హిస్తామని హెచ్చరించారు. ఈ బహిరంగ సభకు ముఖ్య వక్తగా హాజరైన సీపీఎం రాష్ట్రకార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో

- తరువాయి 2లో..



# యలమంచిలి ఎంపీపీ ఎన్నిక ఎప్పుడు నిర్వహిస్తారు ?

- 8న పూర్తి వివరాలు తెలపాలి
: ఎన్నికల కమిషన్‌కు ఆదేశం
హైకోర్టు న్యాయమూర్తి నన్నపనేని రామ కృష్ణ ప్రసాద్

**యలమంచిలి,మేజర్‌న్యూస్:** యలమంచిలి ఎమ్.పి.పి ఎన్నిక ఎప్పుడు నిర్వహిస్తారో పూర్తివివరాలతో గురువారం తెలియజేయాలని రాష్ట్రహైకోర్టు న్యాయ మూర్తి గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ ఎన్నికల సంఘాన్ని ఆదేశించారు. గత మార్చి 27,28న జరిగిన పశ్చిమ గోదావరి జిల్లా యలమంచిలి మండలం ఎంపీపీ ఎన్నికను కోరం ఉండటమే కాకుండా మొత్తం 17 మంది ఎంపీటీసీ సభ్యులు హాజరైనప్పటికీ సరైన కారణం లేకుండా అధికార పార్టీ నాయకుల ఒత్తిడితో ఎన్నికల అధికారి వాయిదా వేసిన

- తరువాయి 2లో..

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కార్యాచరణ ప్రణాళిక..

**మొదటిపేజి తరువాయి**

సభ్యులు పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ సీతంపేట సమీపంలోని కొత్తగూడెం వద్ద, గుండుగొలను సమీపంలోని కొమిరెపల్లి వద్ద పాఠశాల విద్యార్థుల ఉపయోగార్థం ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు మంజూరు చేయించినట్లు చెప్పారు. శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ కలపర్రు నుండి గుండుగొలను వరకు గల జాతీయ రహదారిలో సర్వీస్ రోడ్లు లేవని, సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని కోరారు. జాతీయ రహదారిపై కొన్ని ప్రదేశాలలో రోడ్లు ఎగుడు,దిగుడుగా ఉండి వేగంగా వెళ్లే వాహనం కంట్రోల్ కాకపోవడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. జాతీయ రహదారిపై నూజివీడుకు వెళ్లే సర్వీస్ రోడ్డుకు అప్రోచ్ రోడ్డు నిర్మించాలని, అక్కడ ఆర్టీసీ రిక్వెస్ట్ స్టాప్ గురించి గతంలో తాను కోరారని, రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటు చేయాలన్నారు. శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి) మాట్లాడుతూ ఏలూరు మినీ బైపాస్‌లోని కల్యాణ మండపాలు, కన్వెన్షన్ సెంటర్ వాలు వ్యర్థాలను రోడ్డుపై వేస్తున్న కారణంగా మినీ బైపాస్ రోడ్డు అంతా అపరిశుద్ధ్య పరిస్థితులు నెలకొంటున్నాయని, వ్యర్థాలను రోడ్లపై వేసే వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లా రహదారి భద్రతా కమిటీ సమావేశాలు ప్రతీ నెల నిర్వహిస్తున్నామని, సమావేశంలో జిల్లాలో ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలు చర్చిండం తోపాటు, ప్రమాద ప్రభావిత ప్రాంతాలలో రహదారులు,భవనాలు, రవాణా, జాతీయ రహదారుల సంస్థల అధికారుల జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువగా ప్రమాదాలు సంభవించే 33 బ్లాక్ స్పాట్స్ ను గుర్తించామని, అక్కడ ప్రమాద హెచ్చరికను సోలార్ బ్లింకర్స్ ఏర్పాటు చేశామన్నారు. హెల్మెట్ ధారణపై, ప్రమాదాలలో గాయపడిన వారికి చికిత్స అందించేందుకు 108, 1033 టోల్ ఫ్రీ నంబర్లపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు,రవాణా శాఖ ఉప కమీషనర్ కరీం,జాతీయ రహదారుల సంస్థ అధికారులు, జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, ప్రభృతులు పాల్గొన్నారు

# అదనంగా లక్ష టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం ఆమోదం

**అమలాపురం,మేజర్‌న్యూస్ :** కోనసీమ జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలద్వారాగతంలో ఇచ్చిన రెండు లక్షల మెట్రిక్ టన్నుల టార్గెట్‌కు అదనంగా మరో లక్ష మెట్రిక్ టన్నులు ధాన్యం రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అనుమతిని మంజూరు చేసిందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి వెల్లడించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రస్తుత రబి సీజన్లో ఆశించిన ఉత్పత్తులలో 34 శాతం మేర అనగా రెండు లక్షల మెట్రిక్ టన్నుల మాత్రమే టార్గెట్‌ను ప్రభుత్వం నిర్దేశించారని, ఈనెల ఐదో తేదీన కాకినాడలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిర్వహణ తీరు సమీక్షలో రాష్ట్ర పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్‌కి జిల్లా యంత్రాంగం మరియు మిల్లర్లు టార్గెట్ పెంచాలన్న అభ్యర్థన మేరకు అదనంగా లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ఆమో దించారని తెలిపారు ఈ టార్గెట్‌లో 40 వేల మెట్రిక్ టన్నులు బాయిల్ రైసు, 60 వేల మెట్రిక్ టన్నులు రా రైస్ సేకరించాలని లక్ష్యంగా నిర్దే శించారన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో ఒక లక్ష, 2 వేల మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించి 24 గంటల లోపు ధాన్యం సొమ్ములు రైతు ఖాతాకు జమ చేయడం జరుగుతుందన్నారు మిల్లర్లకు బ్యాంకు గ్యారంటీలను కూడా 1:2 గా తగ్గించిందన్నారు. ఉదాహరణకు ఒక కోటి రూపాయ లు బ్యాంకు గ్యారంటీ ఇస్తే రెండు కోట్ల మేర ప్రభుత్వ పరంగా మిల్లర్లు ధాన్యాన్ని కొనుగోలు చేసుకునేందుకు అవకాశం కల్పించిందన్నారు ఇటీవల కురిసిన అకాల వర్షాలు దృష్టిలో పెట్టుకుని రైతులకు నష్టం వాటిల్లకుండా ప్రభుత్వం దృష్టి సారించిందని, రైతులు కూడా వాతావరణ హెచ్చరికలకు అనుగుణంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంట అకాల వర్షాలకు తడిసిపోయి ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగకుండా రైతు సంక్షేమమే పరమావధిగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఏవైనా ఇబ్బందులు, సమస్యలు సందేహాలు ఉన్నట్లయితే జిల్లాస్థాయిలో ఉన్న కమాండ కంట్రోల్ రూమ్ నెంబర్లు 83094 32487, 94416 92275 సంప్రదించి నివృత్తి చేసుకొని పరిష్కార మార్గాలు పొందాలన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి తేమ శాతం 17 గా ఉంటే కనీస గిట్టుబాటు ధరను చెల్లిస్తారని, 18 శాతం ఉంటే ఒక కేజీ, 19 శాతం ఉంటే 2 కేజీలు, 20% ఉంటే 3 కేజీలు, 21% ఉంటే 4 కేజీలు, 22 శాతం ఉంటే 5 కేజీలు, 22% కన్నా తేమ శాతం ఎక్కువ ఉన్న ఐదు కేజీలు మాత్రమే తరుగులను విధించాలని మిల్లర్లను ఆదేశించామన్నారు. బొండాలు రకానికి బహిరంగ మార్కెట్లో డిమాండ్ ఉందన్నారు. రైతు సేవా కేంద్రాల గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా ధాన్యం పండించిన రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించడం జరుగుతోందన్నారు. గతంలో దీపం-1 పథకం కింద ప్రభుత్వం ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇచ్చేదని ప్రస్తుతం దీపం-2 క్రింద నాలుగు మాసాలకు ఒక సిలిండర్ను ఉచితంగా అందిస్తోందని ఈ విధంగా ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా తెల్ల రేషన్ కార్డు కలిగినవారికి అందించడం జరుగుతుందన్నారు. ప్రజా ప్రతినిధులు జిల్లా స్థాయి అధికారులు తమ పర్య టనలలో ఉచిత సిలిండర్ల పంపిణీ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. దీపం-2 కింద ప్రస్తుతం రెండవ దశ కొనసాగుతుందని, రెండో సిలిండర్ పొందేందుకు ఆన్లైన్లో బుక్ చేసుకోవాలని సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వం ఆసుపత్రి సేవలు, పిజిఆర్ఎస్ అర్జీలు పరిష్కార నాణ్యత, ఉచిత సిలిండర్ల పంపిణీ వంటి సంక్షేమ పథకాల సంతృప్తి స్థాయిలను ఐవిఆర్ఎస్ పోర్టల్ ద్వారా లబ్ధిదారుల నుండి ప్రభుత్వం కోరుతోందని ఆ దిశగా సంతృప్తి స్థాయిలను మెరుగుపరుస్తూ జిల్లాను సంక్షేమ పథ కాల అమ లులో ముందంజలో నిలపాలని సూచించారు.ఈ కార్యక్రమ ంలో జిల్లా పౌరసరఫరాల అధికారి ఏ.ఉదయ భాస్కర్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ఎం.బాల సరస్వతి, అసిస్టెంట్ మేనేజర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

**మొదటిపేజి తరువాయి**

జిల్లాకు ఆరు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యాన్ని నిర్దేశించడం జరిగిందని, దీనిని 7.50 లక్షలకు పెంచి అనుమతులు ఇవ్వాలని కోరారు. పెంటపాడు ప్రాంతంలో కొంత సమయం కోతలు ఆలస్యంగా వచ్చాయని, తాడేపల్లిగూడెం నియోజకవర్గానికి ప్రత్యేకంగా 25వేల మెట్రిక్ టన్నులు అదనపు ధాన్యం సేకరణకు మంజూరు ఇవ్వాలని కోరారు. శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ ఊహించని రీతిలో పంట పండిందని, ఖరీఫ్ పంట వరదల కారణంగా పోయిందని,రబీలో 75 కేజీలు బస్తాల తూకంతో సుమారు 55 నుండి 60 బస్తాల దిగుబడి వచ్చిందన్నారు.అదనపు ధాన్యాన్ని కొనకపోతే రైతులు నష్టపోతారని తెలిపారు.తణుకు శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ అదనపు ధాన్యం సేకరణకు అనుమతులు ఇవ్వాలని, గన్ని బ్యాగుల సమస్య కూడా ఉందని తెలిపారు. ఏలూరు జిల్లాల జాయింట్ కలెక్టర్లు పి.ధాత్రి రెడ్డి మాట్లాడుతూ జిల్లా ధాన్యం సేకరణ లక్ష్యం 3.53 లక్షల మెట్రిక్ టన్నులు కాగా, 2.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ చేసి రూ.487 కోట్ల రూపాయలు ప్రభుత్వం రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని, అధికంగా పండిన పంటను దృష్టిలో ఉంచుకొని మరికొంత అదనపు ధాన్యం సేకరణకు అనుమతులను మంజూరు చేయవలసిందిగా కోరడం జరిగింది. సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ఎన్నడూ లేని రీతిలో రబీ, ఖరీఫ్ పంటల్లో రాష్ట్రంలో 48.90 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం రైతుల నుండి కొనుగోలు చేసి 11,400 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో 24 గంటల్లో జమచేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం 37 లక్షల మెట్రిక్ టన్నుల మాత్రమే కొనుగోలు చేసిందనే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఎండి డా.మనజీర్ జిలాని సామూల్ మాట్లాడుతూ రైతు సేవ కేంద్రాల్లోని గన్ని బ్యాగులను ఉంచాలని, ధాన్యం సేకరణకు వినియోగిస్తున్న వాహనాల అనుమతులను వెంటనే మంజూరు చేయాలని, రైస్ మిల్లర్స్ కూడా జాప్యం లేకుండా ధాన్యాన్ని అన్లోడ్ చేసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్,డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లాల రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు సామంతపూడి శ్రీరామరాజు, పౌరసరఫరాల సంస్థల జిల్లా మేనేజర్లు, పౌరసరఫరాల అధికారులు, మిల్లర్లు పాల్గొన్నారు.

# సముచిత స్థానం

**మొదటిపేజి తరువాయి**

మీకు త్వరలో ప్రాముఖ్యత నిస్తాను. కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనండి అని చెప్పారు. ఎంఏ షరీఫ్ కూడా రవీంద్రనాథ్ ఠాగూర్ పార్టీ కి చేసిన సేవలు, అగ్నికుల క్షత్రియ సాధికార కమిటీ కన్వీనర్ గా రాష్ట్రమంతా తిరిగి సభలు సమావేశాలు ఏర్పాటు చేసి పార్టీ అభివృద్ధి కోసం చేసిన కృషిని చంద్రబాబుకు వివరించారు. మంతెన రామరాజు, పొత్తూరి రామరాజు రవీంద్ర కృషిని చంద్రబాబుకు వివరించగా చంద్రబాబు సానుకూలంగా స్పందించి పార్టీని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేయవలసిందిగా రవీంద్రతో చెప్పారు.

## పేదల ఇళ్ళు కూల్చివేత ఆపకపోతే ఉద్యమం ఉధృతం

**మొదటిపేజి తరువాయి**

ముఖ్యమంత్రి చంద్రబాబు పి.ఫోర్ పేరుతో పేదరిక నిర్మూలన అంటుంటే ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు మాత్రం పేదలనే నిర్మూలన చేస్తానని చెపుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక గౌరవ స్థానంలో ఉన్న డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు పేదల ఇళ్లు కూలుస్తామనిముఖ్యమంత్రి చంద్ర బాబు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి.బలరాం మాట్లాడుతూ పేదల ఇళ్ళు కాల్చుతూ సర్దుకుపో వాలని ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు అంటున్నారని అంటే ఆయన భూస్వామి కాబట్టి పేదల ఇబ్బందులు ఏమి తెలీదన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు మాట్లా డుతూ గోదావరి జలాలు ఏ విధంగా కలుషితం అవుతుందో అనేక మంది ప్రముఖులు చెబుతు న్నారన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఎమ్మెల్యే దిగుపాటి రాజ గోపాల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పాతపాటి హరికుమార్ రాజు,బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి ఎం.రత్నరాజు, దళిత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గంటా సుందర్ కుమార్,పీవీ రావు మాలమ హానాడు రాష్ట్ర అధ్యక్షులు గుమ్మాపు సూర్య వర ప్రసాద్, ఏపీ బహుజన జే.ఏ.సి ఫౌండర్, చైర్మన్ తాళ్లూరి మధు, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు నన్నేటి పుష్పరాజు,బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండి యా రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనా జోసెఫ్, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు పై ఎమ్మెల్యే వ్యాఖ్యలు సరికావని తక్షణం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు మంతెన సీతారాం, ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి దండు శ్రీనివాస్ రాజు, ఎంసిపిఐయు జిల్లా నాయ కు లు రాంబాబు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.వాసు దేవరావు, జిల్లా కమిటీ సభ్యులు పుగాకు పూర్ణ, దూసి కళ్యాణి, జక్కం శెట్టి సత్యనారాయణ, కె.క్రాంతి బాబు, కె.తవిటి నాయు డు,శేషపు అశ్రియ్య, కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుత్తిగ నరసింహ మూర్తి పాల్గొన్నారు.

## యలమంచిలి ఎంపీపీ ఎన్నిక ఎప్పుడు నిర్వహిస్తారు ?

**మొదటిపేజి తరువాయి**

సంగతి తెలిసిందే. దీంతో వైఎస్సార్ సీపీ ఎంపీటీసీ సభ్యులు 12 మంది తరపున ఏనుగువానిలంక ఎంపీటీసీ సభ్యురాలు ఇను కొండ ధనలక్ష్మీ, చించినాడ ఎంపీటీసీ సభ్యురాలు నల్లి సంధ్యా రాణి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయి ంచారు. ఈ ఇద్దరి పిటీషన్స్ మీద ధర్మాసనంలో సోమ వారం, మంగళవారం వాదనలు జరిగాయి. కోరం ఉండి, అంతమంది ఎంపీటీసీ సభ్యులు హాజరైనప్పటికీ ఒక ఎంపీపీ ఎన్నిక జరపలేకపోవడం ఏంటంటూ హైకోర్టు న్యాయమూర్తి గన్నమ నేని రామకృష్ణ ప్రసాద్ రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను, ఎం పీపీ ఎన్నిక నిర్వహించిన ప్రిసైడింగ్ అధికారిని ప్రశ్నించారు. అయిన ప్పటికీ ఎన్నికల కమిషనర్ తరపు హాజరైన న్యాయవాది వివేక్ చంద్రశేఖర్ కలకత్తా హైకోర్టు కేసునకు సంబంధించిన ఆర్డర్ కాపీ చూపుతూ కేసును కొంత గందరగోళ పరిస్థితికి తీసుకెళు ండగా గమనించిన జస్టిస్ ఎన్నిక జరపడానికి గల అడ్డంకి ఏంటని ప్రశ్నించారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అని వార్య కార ణాల వలన అందుబాటులో లేరని తెలుపగా వారి స్థానంలో ఎవరోకరు ఉంటారు కదాని కోర్టు అభిప్రాయపడింది. అదే సమ యంలో పిటిషనర్ ఇనుకొండ ధనలక్ష్మి తరపున హాజరైన న్యాయవాది అమరేంద్ర కుమార్, మరొక పిటిషనర్ నల్లి సంధ్యా రాణి తరపున హాజరైన న్యాయవాది ద్వారంపూడి సావిత్రి తరపు కొండే రమేష్ బాబు కలుగజేసుకుని ఎంపీపీ ఎన్నిక ప్రక్రియ మధ్యలో ఆగిపోయినందున సదరు ప్రక్రియను సజావుగా పూర్తి చేయించమని కోరగా అందుకు ఏకీభవించిన కోర్టు కేసును గురువారం (ఈ నెల 8వ యలమంచిలి ఎంపీపీ ఎన్నికను ఎప్పు డు నిర్వహిస్తారో పూర్తి వివరాలతో గురువారం తెలియజేయా లని న్యాయమూర్తి గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ ఆదేశించారు.

# బాలలను ఉన్నత చదువులు చదివించాలి






**- వ్యక్తిగత అభివృద్ధే కాక సమాజఅభివృద్ధి జరుగుతుంది**

**- న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్**

**పెదపాడు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాలు ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ పెదపాడు మండలం కొత్తూరు గ్రామంలో మంగళవారం అసంఘటిత కార్మికులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాదు మాట్లాడుతూ శ్రామికుల పిల్లలు శ్రామికులుగా ఉండరాదని, బాలలకు ఉన్నత చదువులు చదివించడం వల్ల వ్యక్తిగత అభివృద్ధే కాక సమాజ అభివృద్ధి కూడా జరుగుతుందిని తెలిపారు. బాలలు ఉన్నత విద్యను అభ్యసించే విధంగా చిన్ననాటి నుండే ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. గ్రామాలలో అక్కడక్కడ వెట్టి చాకిరి వంటి అసాంఘిక కార్యక్రమాలు ఇంకా కొనసాగుతున్నాయని ఇటువంటి వాటిని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, దృష్టికి తీసుకురావాలని సూచించారు.మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో పట్టణ రూరల్ ప్రాంతాల్లో ఆర్థికంగా వెనకబడిన ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలని సూచించారు. ప్రతి కార్మికులు తమ వివరాలను ఈ-శ్రాం పోర్టల్ నందు నమోదు చేసుకోవడం ద్వారా ఉచిత పథకాలు ఇన్సూరెన్స్, వైద్యం, ప్రధానమంత్రి ఆవాసన యోజన,మొదలైన పథకాలను పొందటంలో సులభతరం అవుతుందని తెలిపారు. పల్లెలలో బాల్యవివాహాలు తరచుగా జరుగుతున్నాయని కావున అధికారులు ప్రజలను చైతన్యవంతం చేయడంలో ప్రభుత్వ ,స్వచ్ఛంద సంస్థలకు సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో న్యాయ వాదులు పి.రత్నరాజు, డిసిపివో సూర్య చక్రవేణి, అసిస్టెంటు ప్రాజెక్టు మేనేజరు పి.శ్రీదేవి, అసిస్టెంటు ప్రాజెక్టు అధికారి షేక్ బాషారహ్ తుల్లా, గ్రామ సర్పంచి కె.పద్మా వతి, క్రాఫ్ జిల్లా కోఆర్డినేటర్ వినోద్, రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.బాలలకు ఉన్నత చదువులు చదివించడం వల్ల వ్యక్తిగత అభివృద్ధే కాక సమాజఅభివృద్ధి జరుగుతుందని ఉమ్మడి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ అన్నారు.

## 7 నుండి గవరవరంలో సత్యదేవుని కల్యాణోత్సవాలు



**కొయ్యలగూడెం,మేజర్‌న్యూస్ :**కొయ్యలగూడెం మండలం గవరవరం గ్రామంలో వేంచేసిన శ్రీ రమా సత్య నారాయణ స్వామి వారి కల్యాణ మహోత్సవాలు ఈ నెల 7వ తేదీ బుధవారం ప్రారంభం కానున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 1932లో ప్రతిష్ఠ, దేవాలయ నిర్మాణం జరిగిన ఈ ఆలయంలో గత 92 సం.రాలుగా సత్యదేవుని కల్యాణోత్సవం నిర్వహిస్తు న్నారు. మొదటిరోజు బుధవారం అయ్యవారు, అమ్మవార్లను పెళ్లి కుమారుడు, పెళ్లికుమార్తెగా చేయుట, 8వ తేదీ గురువారం రాత్రి 8 గం.లకు కల్యాణం, 9వ తేదీ శుక్రవారం ఉదయం 9గం.లకు సామూహిక సత్యవ్రతములు అనంతరం అన్నప్రసాద వితర జరుపనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. భక్తులు విశేషంగా పాల్గొని, స్వామివారి కల్యాణం తిలకించి, తీర్థప్రసాదాలు స్వీకరించాలని కమిటీ సభ్యులు కోరారు.

## గవర్నమెంట్ ఐ.టి.ఐలో చేరుటకు దరఖాస్తులు ఆహ్వానం

**చింతలపూడి,మేజర్‌న్యూస్ :** చింతలపూడిలోని గవర్నమెంట్ ఐ.టి.ఐ నందు ఈ విద్యాసంవత్సరం ఐ.టి.ఐ చదవ గోరు విద్యార్థినీ,విద్యార్థులందరికీ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఆంధ్ర ప్రదేశ్ వారు ఈ సదవకాశమును కలిగిస్తున్నారని ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ ఎ.యస్.వి. కృష్ణ మోహన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి పాస్‌లేకఇంటర్మీడియట్ ఫెయిల్ అయిన విద్యార్థులు, వయస్సు 40సం.లోపు గల విద్యార్థు లందరూ ఈ ఐ.టి.ఐ కోర్స్‌లో చేరుటకు అర్హులని, అభ్యర్థులు వారి ఒరిజినల్ ధ్రువపత్రములతో చింతలపూడి గవర్నమెంట్ ఐ.టి.ఐ. చేరుటకు ఈ నెల 24వ తేదీ వరకు గవర్నమెంట్ ఐ.టి. ఐకు వచ్చి చేరవచ్చున్నారు. కోర్స్‌లలో చేరే అభ్యర్థులు రెసిడెన్సీ, కండక్ట్, తదితర సర్టిఫికెట్లు ఒరిజినల్స్, ఫొటోస్, పదవ తరగతి సర్టిఫికేట్, టి.సి, స్టడీ సర్టిఫికేట్ క్యాస్ట్, ఆధార్ కార్డ్, తదితరాలు తీసుకురావాల్సి ఉంటుందన్నారు. అభ్యర్థులకు ఏమైనా సందేహాలుంటే ఫోన్ నెం: 9440849599-82528 24198 కాల్ చేసి తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చన్నారు.

## కిషోరి వికాసంపై అవగాహన కార్యక్రమం



**పాలకోడేరు,మేజర్‌న్యూస్ :** పాలకోడేరు మండలం కుముదవల్లి గ్రామంలో మంగళవారం కిషోరీ వికాసం ప్రోగ్రాం గురించి అవగాహన కార్యక్రమం గ్రామ సర్పంచ్ భూపతి రాజు వంశీకృష్ణంరాజు అధ్యక్షతన జరిగింది. ఈ అవగాహన కార్యక్రమంలో ఆకివీడు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిపిడిఓ వాణి విజయరత్నం మాట్లాడుతూ కిషోరి వికాసం కార్యక్రమం మే 2 వ తేదీ నుండి జూన్ 10వ తేదీ వరకూ ప్రతి మంగళవారం, శుక్రవారం ఆకివీడు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అన్ని గ్రామాలలో జరుగుతుందని ముఖ్యంగా ఈకార్యక్రమం ఉద్దేశం కిశోర బాలికల విద్య, ఆరోగ్యం, వ్యక్తిగత పరిసరాల శుభ్రత,పౌష్టికాహారం,నైపుణ్యాలకు సంబంధించిన అంశాలను తెలియపరచడం జరుగుతుందన్నారు. అధ్యక్షత వహించిన సర్పంచ్ వంశీకృష్ణంరాజు మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో అంగన్వాడి ఆధ్వర్యంలో బాలికలకు, బాలింతలకు, పిల్లలకు అందజేసే పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపిఓ రాజేష్,ఐసిడిఎస్ సూపర్వైజర్ పార్వతి,ఏఎన్ఎం లు, ఆశ కార్యకర్తలు,డ్వాక్రా వివోఏలు అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పూడికతీత పనులు పరిశీలించిన కమిషనర్



**నరసాపురం,మేజర్ న్యూస్ :** మున్సిపల్ కమీషనర్ ఎం అంజయ్య శానిటరీ, సచివాలయ సిబ్బ oదితో కలిసి వీధుల లో డ్రైనేజీ వ్యవస్థ పూడికతీయుట పనులు, ఇంటింటికి చెత్త సేకరణకు వస్తున్నారా లేదా ఇతర ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మంగళవారం వార్డులలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ప్రధాన డ్రైనేజీలు, వీధులలో పరిశుభ్రంగా ఉండాలి అన్నారు.

మీ వార్డులలో ఏవైనా సమస్యలు ఉంటె తమ దృష్టికి తీసుకురావాలి అన్నారు.ఈకార్యక్రమంలో సానిటరి ఇన్స్పెక్టర్ వేంద్ర ప్రసాద్,సానిటరి మేస్త్రి కిషోర్ సచివాలయ సిబంది పాల్గొన్నారు.

## 7 అక్రమ మద్యం సీసాలు ఉన్న వ్యక్తి అరెస్టు



**భీమవరం,మేజర్ న్యూస్ :** భీమవరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పరిధిలో భీమవరం బి.వి.ఆర్ విగ్రహం వద్ద వీరమల్లు భాస్కరరావు అనే వ్యక్తి నుండి 7 మద్యం సీసాలను స్వాధీనం చేసుకు న్నారు. అక్రమంగా మద్యం కలిగి ఉన్న భాస్కరరావు పై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సిబ్బంది తెలియజేశారు. ఈ దాడిలో సీఐ బలరామరాజు, ఎస్సై ఉమామహేశ్వరరావు వారి సిబ్బంది పాల్గొన్నారు.

# పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సత్కారం



**పాలకోడేరు,మేజర్ న్యూస్ :** భీమవరం, పాలకోడేరు మండలాల్లో ఎస్ ఎస్ సి 2025 సంవత్సరంలో 10వ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన పాఠశాలలకు, మండల ప్రథమ,ద్వితీయ తృతీయ స్థానాలకు, ఒండు మండలాల్లో అన్ని ఉన్నత పాఠశాలల్లో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులకు భీమవరంలోని అంబేద్కర్ సభ భవనం నందు మంగళవారం యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కారం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు సామాజిక స్పృహకల్గి ఉంటారని, విపత్కర పరిస్థితులు ఎదుర్కొనే సామర్థ్యం కల్గి ఉంటారని, ఈవయసులో ఏదైనా సాధించేసామర్థ్యం ఉంటుందని, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగాప్రభుత్వ పాఠశాలలు ఉత్తమమైన ఫలితాలు సాధిస్తు న్నాయి అనిఅన్నారు.జిల్లావిద్యాశాఖ అధికారినారాయణ మాట్లాడుతూ ఈ సంవత్సరం జిల్లాలో ఉత్తమ ఫలితాలు సాధించిన పాఠశాలల ప్రధానోపా ధ్యాలను, విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పి. ఎస్.విజయరామరాజు , ప్రధాన కార్యదర్శి ఏకేవి రామభద్రం, పాలకోడేరు ఎంఈఓ1 నాగరాజు, ఎంఈఓ 2 శ్రీమన్నారా యణ, భీమవరం ఎంఈఓ2 వేంద్ర వెంకటేశ్వరరావు , యుటిఎఫ్ గౌరవ అధ్యక్షులు సిహెచ్ పట్టాభి రామయ్య , అసోసియేట్ అధ్యక్షులు రాజశేఖర్, అందరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జిల్లా కార్యదర్శి కేఎస్ సిహెచ్ సాయిరాం కెఎస్ రామకృష్ణ ప్రసాద్, జిరామకృష్ణంరాజు సిహెచ్ కుమార్‌బాబ్జి,జీవి రామానుజరావు, జేవివి జిల్లా అధ్యక్షులు సిహెచ్ ప్రసాదరావు, ఎన్ నరసింహయ్య, రమణ రాజు, త్రిమూర్తులు,నాగబాబు, అబ్రహం, భీమవరం, పాలకోడేరు మండలంలో ఉన్నత ఫలితాలు సాధిం చిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు యూటీఎఫ్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## పాస్‌పోర్ట్ పోయినది

పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం పట్టణానికి చెందిన గంది ప్రభుదాసు భార్య గంది ఆదిలక్ష్మి తెలియజేయునది ఏమనగా ది.25 - 4 - 2025 సంవత్సరం పట్టణంలోని లాకుపేట ఏటుగట్టున మేము నివాసం ఉంటున్నాము. ది 25 -4 -2025 తేదీన నా పాస్ పోర్ట్ జిరాక్స్ తీయించుకునేందుకు పట్టణంలోకి వెళ్తూ ఉండగా మార్గ మధ్యలో పడిపోయినది. పాస్ పోర్ట్ నెంబర్ S1584866. ఏటుగటు నుండి పట్టణము వరకు ఎంతసేపు వెతికిన దొరకలేదు.పాస్ పోర్ట్ దొరికిన వారు అందజేయవలసిందిగా కోరుచున్నాను.

ధన్యవాదములతో

గంది ఆదిలక్ష్మి,లాకుపేట

నరసాపురం,సెల్ 6300528949

# రహదారి ప్రమాదాల నివారణకు చర్యలు





**- త్వరలోఎంపి అధ్యక్షతన ఎన్.హెచ్.అధికారులతో సమావేశం**
**- జాతీయ రహదారిని ఎంపి,ఎమ్మెల్యేతో కలిసి పరిశీలించిన మంత్రి పార్ధసారధి**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధితెలిపారు.మంగళవారం దెందులూరు నియోజకవర్గం పరిధిలో కలకత్తా-చైన్నైజాతీయరహదారిపై ప్రమాదాలు చోటుచేసుకుంటున్న ప్రాంతాలను ఏలూరు ఎంపి పుట్టా మహేష్ కుమార్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌లతో కలిసి రాష్ట్రమంత్రికొలుసు పార్ధసారధి పరిశీలించారు. జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారధి మాట్లాడుతూ జాతీయ రహదారి-16కు సంబంధించి బ్రిడ్జీల వద్ద అప్రోచ్ రోడ్లు, జాయింట్లు వద్ద ఎత్తుపల్లాల మూలంగా వేగంగా వచ్చే వాహనాలు అదురుబాటునపైకి లేచి ప్రమాదాలకు కారణమవుతున్నాయన్నారు. తమ పర్యటనలో గుర్తించిన చాలా తప్పిదాలను ఎన్ హెచ్ అధికారుల దృష్టికి ఎంపి పుట్టామహేష్ కుమార్, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌తో కలిసితాము తీసుకువచ్చామ న్నారు. త్వరలో ఎంపి అధ్యక్షతన ఎన్ హెచ్, సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎన్ హెచ్-16 లో మిగిలిన నిర్మాణాలు, డివైడర్ల మధ్యలో గ్రీనరీ పెంచడం, అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం,తదితరచర్యలుతీసుకోవడం జరుగుతుందన్నారు. ఈసందర్భంగా దెందులూరు నియోజకవర్గం పరిధిలో జాతీయ రహదారి-16లో చేపట్టవలసిన పలు అంశాలను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్,రాష్ట్ర మంత్రి కె.పార్ధసారధి దృష్టికి తీసుకువచ్చారు. తొలుత రామచంద్ర ఇంజనీరింగ్ కళాశాలవద్ద,చొదిమెళ్లతదితరప్రాంతాలను పరిశీలించారు. వీరి వెంట ఉప రవాణా కమీషనరు ఎస్.కె. కరీమ్, ఏలూరు ఆర్డిఓ అచ్యుత అంబరీష్,ఏలూరు డిఎస్పీ డి.శ్రావణ్ కుమార్,పలువురు పోలీసు,రవాణాశాఖ అధికారులు, ఎన్‌హెచ్ అధికారులు,దెందులూరు నియోజకవర్గం కూటమి నాయకులుపాల్గొన్నారు.

# రహదారి ప్రమాదాలలో ఒక్కరూ ప్రాణాలు కోల్పోకుండా చర్యలు

**- హైవేపై డాబాలు, హొటల్స్ నిబంధనలు పాటించాలి**
**- అతివేగంపై ప్రత్యేక నిఘా పెట్టి, కేసులు నమోదు చేయాలి**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రహదారి ప్రమాదాలలో ఏ ఒక్కరు ప్రాణాలు కోల్పోకుండా ప్రయాణాలు సాగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి చెప్పారు.కలెక్టరేట్లో జిల్లా రహదారి భద్రతా కమిటీ సమావేశం అనంతరంపాత్రికేయులతో మంత్రి పార్ధసారథి మాట్లాడుతూ ఆదేశించామన్నారు. ఏలూరు జిల్లాలో అతి పొడవైన జాతీయ రహదారి నిడివి ఉన్నదన్నారు.హైవేపై రోడ్డు డిజైన్ లోపం కారణంగా కొన్ని ప్రాంతాలలో వాహనాలు కంట్రోల్ తప్పి ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిని సరిచేసి ప్రమాదాలు జరగకుండాచర్యలుతీసుకోవాలనిహైవే అధికారులను మంత్రి ఆదేశించారు. జాతీయ రహదారిపై కొన్ని ప్రాంతాలలో అవసరం ఉన్నా సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయలేదని, దీని కారణంగా ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అవసరమైన ప్రదేశాలలో సర్వీస్‌రోడ్లు ఏర్పాటుచేసేలా హైవే అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్ర ప్రభుత్వ జాతీయ రహదారుల సంస్థతో సంప్రతించి గుండుగొలను వద్ద రెండు ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు మంజూరు చేయించారని,అవి త్వరలో పూర్తి అవుతాయన్నారు.జాతీయ రహదారిపై ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్‌స్పాట్స్‌ను గుర్తించి ప్రమాదాలు నివారణకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి), జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్, ప్రభృతులు పాల్గొన్నారు.

# రోడ్లపైకి కాలం చెల్లిన స్కూల్ బస్సులు




**- పట్టించుకోని స్కూల్ యాజమాన్యాలు**
**- చోద్యం చూస్తున్న అధికారులు - మొక్కుబడిగా తనిఖీలు**

**కైకలూరు,మేజర్‌న్యూస్:** ఇటీవల స్కూల్ బస్సు అగ్ని ప్రమాదం గురైంది. కైకలూరులోని ఒక ప్రైవేటు పాఠశాలస్కూల్ బస్సుఅగ్నికి ఆహుతి అయింది.బస్సునుంచి ఒక్కసారిగా మంటలుచెలరేగాయి. దీనితో విషయం తెలుసుకున్న అగ్నిమాపక శాఖ అధికారి తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసే చర్యలు చేపట్టారు. స్కూల్ కు సెలవులు ఇవ్వటంతో బస్సు స్కూల్ ఆవరణలోనే ఉందని, లేకుంటే పెద్ద ప్రమాదం జరిగి ఉండేదని స్థానికులు తెలిపారు. స్కూలుకు వెళ్లే పిల్లలకి బస్సుల సౌకర్యం అందిస్తూ దానికి సెపరేట్గా ఫీజు చెల్లించాలి కొంతమంది తల్లిదండ్రులు తమ ఉద్యోగాల రీత్యా కాస్త ఖర్చయినా స్కూల్స్ బస్సులను భద్రతగా భావించి వేలకు వేలు కట్టి తమ పిల్లలను పంపుతున్నారు.

కొత్త బస్సులను కొనుగోలు చేస్తుండగా ద్వితీయ శ్రేణి కార్పొరేట్ పాఠశాలలు ఇతర రాష్ట్రాలలో వాడిన బస్సులను కొనుగోలు చేసి వాటికి మరమ్మత్తులు నిర్వహించి పెయింటింగ్‌వేయించి యధావిధిగా తిప్పుతున్నారని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. బస్సుల ఫిట్నెస్ ఎప్పటికప్పుడు తనిఖీ చేయాల్సిన రవాణా శాఖ అధికారులు బస్సు ఫిట్నెస్ లేకపోయినా బస్సు పని తీరు బాగానే ఉన్నట్లు సర్టిఫికెట్ జారీ చేస్తున్నట్టు బహిరంగఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక్కడ ఇంకొ మతలపు కూడా ఉంది. ఫిట్నెస్ బాగున్నా బస్సు నెంబర్లను ఫిట్నెస్ బాగాలేని బస్సులకు వేసికూడా కొంతమంది తిప్పుతున్న ట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పొరపాటున బండి కండిషన్ గాని ఫెయిల్ అయితే ఆ ప్రమాదం ఊహించిన దానికంటే ఘోరంగా ఉంటుందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఏపీ ఈసెట్ పరీక్ష



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** పాలిటెక్నిక్ పూర్తి చేసిన విద్యార్థులు లేటరల్ ఎంట్రీ ద్వారా ఇంజనీరింగ్ కోర్సులో రెండవ సంవత్సరంలోకి నేరుగా ప్రవేశించుటకు గానూ నిర్వహించే ఏపీ ఈసెట్ పరీక్ష సోమవారం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా వ్యాప్తంగా నాలుగు పరీక్షా కేంద్రాలలో జరిగింది. తాడేపల్లిగూడెం లో శ్రీ వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో ఉదయం సాయంత్రం రెండు పూటల పరీక్ష నిర్వహించగా ఉదయం జరిగిన పరీక్షకు 230 మందికి 225 మంది, సాయంత్రం జరిగిన పరీక్షకు 150 మందికి గానూ 150 మంది పరీక్షకు హాజరు అయినట్లు కళా శాల ప్రిన్సిపాల్ మరియు చీఫ్ సూపరింటెండెంట్ డాక్టర్ రత్నాకరరావు తెలిపారు.పరీక్ష కేంద్రం చీఫ్ కో ఆర్డినేటర్ ఎన్.నరేంష్, కో ఆర్డినేటర్ నటరాజ్, సిస్టమ్ అడ్మిన్ కొల్లా సురేష్ మరి యు టీసీఎస్‌సంస్థ ప్రతినిధులుపరీక్షా నిర్వహణను పర్యవేక్షించారు.

## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన




**అగిరిపల్లి,మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన ఆగిరిపల్లిలో మంగళవారం ప్రకృతి వ్యవసాయంపై అవగాహన గ్రామసభ డిఎంఎంటి అల్పన్నా రాణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా రాణి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ఎందుకు చేయాలి, ప్రకృతి వ్యవసాయం చేయడం లాభాలు, పర్యావరనాన్ని ఎలా కాపాడు కోవాలని అంశాలను వివరించారు. ముఖ్యంగా పీఎండిఎస్ విత్తనాలు 30 రకాలు కలిపి వేసుకొని, 45 రోజుల తర్వాత భూమిలో కలియదున్నుకొని, ప్రధాన పంట వేయడం వల్ల పెట్టుబడి,ఖర్చు తగ్గటమే కాకుండా, అధిక దిగుబడులు సాదించవచ్చునని తెలిపారు. ప్రతి ఒక్కరు ప్రకృతి వ్యవసాయం చేయాలనీ రైతులకు అర్ధం అవకపోతే పీల్డ్ లెవల్‌లో ఎంటి ఎస్,డిఎం ఎంటిస్, యూనిట్ ఇంచార్జిస్ ఐసిఆర్‌పిఎస్ ఉంటారని అన్నారు. ఈ సందర్భముగా ఉత్తమ రైతులకు సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల మండల వ్యవసాయ అధికారి పలగాని చెన్నారావు, ఏపీఎం రాజశేఖర్, గ్రామ సర్పంచ్ చౌటపల్లి లక్ష్మి విక్టర్ బాబు,ప్రకృతి వ్యవసాయ రైతులు,సిబ్బంది పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యులు 'పాక'కు శుభాకాంక్షలు తెలిపిన జిజెపి నేతలు



**పాలకొల్లు, మేజర్ న్యూస్ :** రాజ్యసభ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన పాక వెంకట సత్యనారాయణని మంగళవారం భారతీయ జనతా పార్టీ కాకినాడ పార్లమెంట్ ఇంచార్జి రావూరి సుధ ,సహచర బిజెపి సీనియర్ నాయకులతో వారి స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసి పుష్పగుచ్చం ,శాలువతో సత్కరించారు, పాకా సత్యనారాయణ రాజ్యసభ సభ్యులుగా నియమించడం బిజెపి కార్యకర్తలు,నాయుకులలో నూతన ఉత్సాహం నింపింది అని నరసాపురం పార్లమెంట్ పరిధిలో ఒకేసారి లోక్ సభ సభ్యులుగా కేంద్రమంత్రిగా భూపతిరాజు శ్రీనివాస్ వర్మ రాజ్యసభ సభ్యులుగా పాక వెంకట సత్యనారాయణ ఈ జిల్లా నుండి భారతీయ జనతా పార్టీ గుర్తించి ఈ జిల్లా కు ఇద్దరు మూల స్తంభాలుగా వున్న సీనియర్ నాయకులకు పదవులు రావటం హర్షణీయమన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కాండూరి రవి, కోరాడ సూరిబాబు, పసుపులేటీ రాజేష్ ఖన్న, పడవల ఉమా శ్రీనివాస్,చేగోండి బాబి పాల్గొన్నారు.

# ఆక్వాకల్చర్‌లో యాజమాన్య పద్ధతులు, సాంకేతికతపై అవగాహన






**– జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**ఉండి,మేజర్‌న్యూస్ :** జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఉండి మత్స్య పరిశోధన కేంద్రం నందు ఆక్వా రైతులకు ఆక్వా పద్ధతులు నిర్వహణ,నైపుణ్యం గురించి మంగళవారం అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా తొలిరోజు మంగళవారం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆక్వాకల్చర్‌లో మంచి యాజమాన్య పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానం,ప్రత్యామ్నాయ జాతులుపెంపకం,అవగాహన పెంపొందించుకోవాలన్నారు. సాగులో నష్టాలను నివారించటం, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించి దిగుబడి పెంచుకోవడానికి నూతన సాంకేతిక పద్ధతులను అవలంబించాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సాగు విధానంలో లోపాల వల్లగాని, వ్యాధులు వల్ల గాని పంట నష్టం పోకుండా సుస్థిర అభివృద్ధి సాధించడం కొరకు నిర్వహిస్తున్న మూడు రోజులు శిక్షణ కార్యక్రమంలో రైతులందరూపాల్గొనిఆక్వాకల్చర్ సాగు నిర్వహణ,నైపుణ్యం గురించి అవగాహన చేసుకోవాలన్నారు.శిక్షణ కార్యక్రమాల్లో తెలియజేసిన నీటి, మేత యాజమాన్యం పద్ధతులు వంటివి రైతులు అవగాహన చేసుకుని ఆక్వా సాగులో అభివృద్ధి సాధించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించారు. అనంతరం రొయ్యలకు మేతను వేయడానికి డ్రోన్ ద్వారా ఉపయోగించే విధానంను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి కె.ఎస్.వి నాగలింగాచార్యులు, ఫిషరీస్ యూనివర్సిటీ డాక్టర్ సుగుణ, కెవికె సైంటిస్ట్ శ్రీనివాస్, రిటైర్డ్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ పణి ప్రసాద్, ఫిషరీస్ అసిస్టెంట్ డైరెక్టర్లు, ఎఫ్డిఓలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# శాఖా గ్రంధాలయంలో కొనసాగుతున్న విజ్ఞాన తరగతులు



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** ప్రథమ శ్రేణి శాఖ గ్రంధాలయం నందు మంగళవారం వేసవి విజ్ఞాన తరగతులలో భాగంగాపిల్లలకు కథలు చెప్పడం కథలు చదివించడం జరిగింది. రిసోర్స్ పర్సన్‌గా కృపారావు సిఆర్పి వారు పాల్గొనిగుడ్ హ్యాండ్ రైటింగ్‌లో మెళకువలు ,పద్యాలు చెప్పడంలో శిక్షణ ఇచ్చారు. డాక్టర్ చినమిల్లి శ్రీనివాసరావు గ్రంథాలయం ప్రాముఖ్యత, పుస్తక సంపద, సభ్యత్వాల నమోదు గురించి వివరించారు. శాస్త్రవేత్త సుబ్బారావు సైన్స్‌క్లాస్ జీమూత వాహనుడుకథను పరోపకారార్థం తన ప్రాణాలను ఇవ్వటానికి సిద్ధపడి ఈరోజు మనసులోపరివర్తన తెచ్చినఆసక్తికరంగా వివరించారు. పిల్లలందరికీ ఈ కార్యక్రమంలో కె.వి రావు, ప్రవీణ్ ,శ్రీనివాస్ ,సూర్యం బాబు,సాంబశివ, నరేష్ బాబు,జీవన్ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సమ్మర్ ఓరియంటేషన్ తరగతులు ప్రతిరోజు ఉదయం 8గంటల నుండి 11 గంటల వరకు నిర్వహించబడతాయని జూన్ 6తేదీ వరకు జరుగుతాయని పిల్లలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని గ్రేడ్ వన్ లైబ్రేరియన్ కె జేఎస్ ఎల్ కుమారి తెలిపారు.

# సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ రక్షణకు శాశ్వత చర్యలు





**- గండిపూడ్చేందుకు ఎమ్మెల్యే చంటి సరైన సమయంలో స్పందించారు**
**- మంత్రి కొలుసు పార్థసారథి కితాబు**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** మల్కాపురం వద్ద సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును మంగళవారం రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి,ఏలూరుఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి)తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుకు గండిపడగానే సరైన సమయంలో స్పందించకపోయివుంటే నీరు వృధా అయి ఏలూరు నగర ప్రజలు చాలా ఇబ్బంది పడే వారన్నారు. అయితే ఎమ్మెల్యే బడేటి చంటి సరైన సమయంలో స్పందించి ఇంజనీరింగ్ ఇన్ ఛీఫ్ నుంచి పురపాలక శాఖ మంత్రి వరకు ఈ సమస్యను తీసుకువెళ్లి గండిని పూడ్చేందుకు తీసుకున్న చర్యలు అభినందనీయమన్నారు. ఏలూరు నగర భవిష్యత్ కు సంబంధించి త్రాగునీటి అవసరాలు తీర్చే పని కాబట్టి ఈ విషయాన్ని మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ,ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లతామని చెప్పారు. ట్యాంకు శాశ్వత రక్షణ చర్యలకు అవసరమైన నిధుల రాబట్టేందుకు ఎమ్మెల్యే బడేటి చంటి,తాను కృషి చేస్తామని మంత్రి పార్థసారథి తెలిపారు. ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య(చంటి) మాట్లాడుతూ ఏలూరు నగర వాసులకు త్రాగునీరు అందించే సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుకు గత 20 రోజుల క్రితం గండిపడి ఏమేర నష్టం కలిగించిందో రాష్ట్రమంత్రిపార్థసారధిస్వయంగా పరిశీలించారన్నారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు శాశ్వత రక్షణ చర్యలకు ప్రభుత్వం ద్వారా నిధులు కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి పార్థసారధిని కోరారు. నగరపాలక సంస్థలో నిధులు లేమి మూలంగా ప్రభుత్వం నిధులు కేటాయిస్తే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. వీరివెంట నగరపాలక సంస్థ కో–ఆప్షన్ మెంబర్ ఎస్.ఎం.ఆర్. పెదబాబు, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు ఉన్నారు.

## సంధ్య మెరైన్స్ జగదీష్ మెరైన్స్ ప్రాంగణ ఎంపికల్లో 17 మందికి ఉద్యోగాలు



**పాలకొల్లు,మేజర్ న్యూస్ :** స్థానిక బిఆర్ఆర్ ,జి కే ఆర్ చాంబర్స్ డిగ్రీ పీజీ కళాశాలలో 6 న ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ వారి సౌజన్యంతో సంధ్యా మెరైన్స్ చే నిర్వహించబడిన ప్రాంగణ ఎంపికలలో 17 మంది అభ్యర్థులు ఎంపికైనరని కళాశాల చైర్మన్ కారుమూరి నరసింహ రావు తెలియజేశారు ఈ ప్రాంగణం ఎంపికులకు వివిధ ప్రాంతాల నుండి 48 మంది అభ్యర్థుల హాజరైనారని వారికి మౌఖిక పరీక్షలు నిర్వహించి వారి నైపుణ్యత,కమ్యూనికేషన్స్ స్కిల్స్ వంటి వాటిని దృష్టిలో ఉంచుకుని ఎంపిక చేసారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి. వెంకటేశ్వరరావు అన్నారు. కళాశాల సెక్రటరీ కె.వి సీతారామ రాజు మాట్లాడుతూ దీక్ష,పట్టుదల,సాంకేతిక నైపుణ్యం పై పట్టు, కమ్యూనికేషన్స్ స్కిల్స్ లాంటి నైపుణ్యం గల విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమానికి కళాశాల ట్రెజరర్ ఆర్. ప్రవీణ్ భాను అకాడమిక్ అడ్వైజర్స్ డాక్టర్ ఎబివిస్ మూర్తి ,ఎన్ సీతారామ రావు ,ఆంధ్రప్రదేశ్ నైపుణ్యత అభివృద్ధి సంస్థ అధికారులు కిషోర్ రెడ్డి సిహెచ్ రమేష్, ప్లేస్మెంట్ అధికారులు యు. జానకి రామయ్య, టి మీన అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**నరసాపురం,మేజర్ న్యూస్:** 33/ 11 కెవిపై ఉన్న 11 కెవి వలందరు రేవు లైన్ మరమ్మత్తులకై బుధవారంఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే మధు కుమార్ తెలిపారు. దీనివల్ల మద్దిపట్ల వారి వీధి,మూడు బొమ్మల సెంటర్,పాత బజార్,పంజా సెంటర్ ఏరియాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని, వినియోగదారులు సహకరించవలసిందిగా ఆయన కోరారు.

## టిడిపికి ధనసంపాదరావు రాజీనామా



**ఇరగవరం,మేజర్‌న్యూస్ :** ఇరగవరం మండలం పొదలాడకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాలా ధనసంపాదరావు ఆ పార్టీకి రాజీనామా చేసారు. సుమారు 20 సంవత్సరం నుండి పొదలాడ టీ.డి.పి గ్రామ అధ్యక్షులుగా కొనసాగుతున్నానని అన్నారు.6 సంవత్సరాలు పైబడి పని చేస్తున్నవారిని తొలగించి కొత్తవారని నియమించాలని తణుకు శాసన సభ్యులు అరిమిల్లి రాధకృష్ణ ఆదేశానుసారం ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. టీ.డి.పి.గ్రామధ్యక్షులు,పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తూ మంగళవారం యమ్.ఎల్.ఏకి రాజీనామా పత్రం సమర్పించినట్లు చెప్పారు.

## ఎమ్మెల్యేతో మున్సిపల్ రెవెన్యూ అధికారి భేటీ



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:**తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ రెవిన్యూ ఆఫీసర్ క్యాటగిరి 2,ఆర్.ఓగా అన్నమయ్య జిల్లా మదనపల్లి నుంచి తాడేపల్లిగూడెం మున్సిపాలిటీకి బాయ్గాని వెంకట రామయ్య నియమితులైనారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్‌ను సోమవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. అధికారులు ప్రజలకు ప్రభుత్వానికి వారదులుగా నిలిచి, నియోజకవర్గ అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని అన్నారు.

# విద్యార్థులకు క్రమశిక్షణ,విధేయత,ఏకాగ్రత ఉండాలి





**– ప్రతిభావంతులను ప్రోత్సహిస్తే మరింత రాణిస్తారు**

**– రాజ్యసభ సభ్యులు పాక,ఎమ్మెల్యే అంజిబాబు**

**భీమవరం,మేజర్ న్యూస్ :** క్రమశిక్షణ విధేయత ఏకాగ్రత కలిగి ఉంటే విద్యార్థులు జీవిత గమనంలో ప్రతిభ వంతులుగా విద్యావేత్తలుగా గుర్తింపబడతారని రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ, రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం త్యాగరాజ భవనంలో శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో మంగళవారం ఈ విద్యా సంవత్సరం పది, ఇంటర్ లో ప్రతిభ కనబరిచిన 64 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, 9 కళాశాలల 124 మంది విద్యార్థులకు రాజ్యసభ, ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రతిభ పురస్కారాలను అందించారు. రాజ్యసభ సభ్యులు సత్యనారాయణ మాట్లాడుతూ మా తండ్రి నరసింహమూర్తి ఆరోజుల్లో చదువుకోలేక పోవడంతో నన్ను విద్యకు ప్రోత్సహించి చదివించారని, ప్రస్తుత తరుణంలో విద్యకు మించిన ఆస్తి మరొకటి లేదన్నారు.ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ ప్రతిభవంతులను ప్రోత్సహిస్తే మరింత రాణిస్తారని, నేటి యువత సమాజ ప్రగతికి పాటుపడాలని అన్నారు. గత 32 ఏళ్లుగా ప్రతిభ చాటిన విద్యార్థులను ప్రోత్సహించి ప్రతిభ అవార్డులను అందించడం అభినందనీయమని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ భీమవరం నియోజకవర్గంలో 124 మంది పదో తరగతి, ఇంటర్ లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలను, మెడల్స్ ను దాతల సహకారంతో అందించామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ సత్యనారాయణ మూర్తి, గన్నాబత్తుల శ్రీనివాస్, వబిలిశెట్టి రామకృష్ణ, గంధం శ్రీదేవి, అరసవల్లి సుబ్రమణ్యం, కారుమురి సత్యనారాయణ మూర్తి, విజ్జురోతి రాఘవులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## యుక్త వయసులో బాలికలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి



**పాలకొల్లు, మేజర్ న్యూస్ :** లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఆశా డే సందర్భంగా డాక్టర్ ఎం నవ్య జీవన ఆధ్వర్యంలో కిషోర్ వికాసం ప్రోగ్రాంలో భాగంగా కిషోర్ బాలికలకు మెన్ స్ట్రల్ హైజిన్ అనగా రుతుక్రమంలో తీసుకోవలసిన జాగ్రత్తలు. అలాగే అనారోగ్య సమస్యలుపై డాక్టర్ నవ్య జీవన్ అవగాహన కల్పించారు. యుక్తవయసులో కిషోర్ బాలికలు వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ. వ్యక్తిగత పరిశు భ్రత పాటించాలని. అలాగే సెల్ ఫోన్ లకు దూరంగా ఉండాలని. తల్లిదండ్రులను. గురువులను గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి గుడాల హరిబాబు. పీహెచ్ఎన్ పి. ఎలిజిబెత్. ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి. మహిళా పోలీస్ లావణ్య. ఐకెపి లీడర్ దుర్గ, ఏఎన్ఎంలు. అంగన్వాడీ కార్యకర్తలు. హెల్త్ అసిస్టెంట్లు. ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## సిఎం దృష్టికి కమ్యూనిటీ హెల్త్ వర్కర్ల సమస్యలు



**ఏలూరు,మేజర్న్యూస్ :** కమ్యూనిటీ హెల్త్ వర్కర్ల సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్తామని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ దగ్గర ధర్నా చేస్తున్న సిహెచ్ఓ లను చూసి, వారి వద్దకు వెళ్లి వారి సమస్యలను రాష్ట్ర మంత్రి పార్ధసారధి అడిగి తెలుసుకున్నారు.

వారి సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి తోపాటు ఎంపీ పుట్టా మహేష్ కుమార్,ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య(చంటి) ఉన్నారు.

# మిడ్ లెవెల్ ప్రొవైడర్స్,హెల్త్ ఆఫీసర్ల సమస్యలు పరిష్కరించాలి

**– ఏఐటియుసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చలసాని**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టరేట్ వద్ద నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న కమ్యూనిటీ హెల్త్ సిబ్బందికి ఏఐటియుసి నాయకత్వం మంగళవారం మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా ఏఐటియుసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చలసాని రామారావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న వేలాదిమంది కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ వీధిన పడటానికి రాష్ట్ర ప్రభుత్వం మొండి వైకిరే కారణమని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నియమించిన వీరిని ప్రస్తుత ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయ మని అన్నారు. కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ను రిక్రూట్మెంట్ చేసుకునేటప్పుడు పర్మినెంట్ ఉద్యోగుల వలె ఇంటర్వ్యూలు జరిపి,మార్కులు కేటాయించి మెరిట్ మీద ఉద్యోగాలు ఇచ్చారని,కానీ వారితో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పేరుతో పెట్టి చాకిరి చేయించుకుంటు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 6 సంవత్సరాల సర్వీస్ పూర్తయిన వారందరినీ రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.ఏఐటియు సి జిల్లా అధ్యక్షులు ఆర్ శ్రీనివాస్ గాంగే, కార్యదర్శి కే బుచ్చిబాబు, జిల్లా నాయకులు పి కిషోర్ లు మాట్లాడుతూప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఎన్ హెచ్ ఎం ఉద్యోగులతో సమానంగా 23శాతం వేతన సవరణ చేయాలని డిమాండ్ చేశారు. మద్దతు తెలిపిన వారిలో మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కె విగ్నేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి కె క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాల బాలికలు సమాజంపై అవగాహన కలిగి ఉండాలి



**యలమంచిలి,మేజర్న్యూస్ :** సమాజంపై బాలబాలికలు అన్ని విషయాలలో అవగాహన కలిగిఉండాలని మహిళాపోలీస్ యం.ఎస్.కె.సంధ్యారాణి అన్నారు.మండలంలోని చించినాడలో మంగళవారం కిషోరి బాలబాలికలకు విద్య ప్రాముఖ్యత, బాల్య వివాహాలు, సంపూర్ణ ఆరోగ్యం, పోషకాహారం,చట్టలపై అవగాహన కల్పించి వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దంగేటిరా జమణి,అంగన్వాడి టీ చర్స్ బి.రజని,ఎన్. సుజాత, కెపి.భారతి జి.సత్య జ్యోతి కిశోర్ బాలికలు టి.వర్షిత,మృదుల తదితరులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాల లక్ష్యసాధనలో ఆలక్ష్యం వహించే వారిపై చర్యలు

**– జిల్లా కలెక్టర్ నాగరాణి హెచ్చరిక**



**భీమవరం,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి గృహ నిర్మాణ శాఖ అధికారులతో మంగళవారం గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రస్థాయిలో మన జిల్లా పేదలకు నిర్మించే గృహాల నిర్మాణ ప్రగతిలో 14వ స్థానంలో ఉందిని, మే నెలాఖరు నాటికి 5వ స్థానానికి చేరుకునే విధంగా గృహ నిర్మాణ శాఖ అధికారులు కృషి చేయాలన్నారు. గత సంవత్సరం జూన్ 24 నుండి మే నెలాఖరు నాటికి 9,107 గృహా నిర్మాణాలు పూర్తి చేయవలసి ఉండగా 3,361 గృహాలు నిర్మాణాలు మాత్రమే పూర్తి చేయడం పట్ల తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు. మిగిలిన 5 721 గృహములను ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను గట్టిగా హెచ్చరించారు. ఇళ్ల నిర్మాణంలో తక్కువ ప్రగతి సాధించిన అధికారులకు షోకాజె నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. నిర్దేశించిన లక్ష్యసాధనకు అధికారులు కృషిచేసి రాష్ట్రంలో పశ్చిమగోదావరి జిల్లాను ఐదో స్థానంలో నిలిపేలా గృహ నిర్మాణ శాఖ అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. ఈ గూగుల్ మీట్ లో జిల్లాలోని గృహ నిర్మాణ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో పూజలు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఆర్యవైశ్య సంఘు కుల దైవమైన శ్రీ శ్రీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి మహోత్స వాల్లో భాగంగా గజ్జెల వారి చెరువు వద్ద మంగళవారం అమ్మవారికి జరిగిన తెప్పోత్సవం మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు ,మాజీ శాసనసభ్యులు,భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు అంబికా కృష్ణ ,ఈ కార్యక్రమంలో ఏలూరు పట్టణ ఆర్యవైశ్య సంఘు యువజన అధ్యక్షులు ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా, ఏలూరు నగర ప్రముఖులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు..

# కూటమి ప్రభుత్వంలో మారిన రహదారుల రూపురేఖలు

**– ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రహదారుల రూపురేఖలు మారాయని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. ఏలూరు శాంతినగర్ లోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం జిల్లాస్థాయి అధికారులతో ఎంపీ సమీక్ష సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఇంకా అభివృద్ధి చేయాల్సిన రహదారులకు అవసరమైన నిధుల మంజూరు నిమిత్తం అంచనాల రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదనల నివేదిక సమర్పించాలని ఎంపీ మహేష్ కుమార్ అధికారులకు సూచించారు. రహదారుల అభివృద్ధి పనులను వేగవంతం చేయడంలో సమర్ధవంతంగా ఆర్ అండ్ బి శాఖ అధికారులు పనిచేశారని ఎంపీ అభినందించారు. జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చర్యలు చేపట్టాలని ఎంపీ మహేష్ కుమార్ సీడాప్ అధికారులకు సూచించారు. అధికారులతో సమీక్ష సమావేశం అనంతరం ఎంపీ ఆయా గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కొయ్యలగూడెం తహసిల్దార్ సక్రమంగా పనిచేయడం లేదని, పని నిమిత్తం వెళ్తే డబ్బులు డిమాండ్ చేస్తున్నారని పలువురు రైతులు ఎంపీకు ఫిర్యాదు చేశారు. సదరు తహసిల్దార్ సక్రమంగా పనిచేయకపోతే ఇంటికి వెళ్లాల్సి వస్తుందని ఎంపీ మహేష్ కుమార్ హెచ్చరించారు. సమీక్ష సమావేశానికి ఆర్అండ్‌బి డిప్యూటీ ఈఈలు ఎం.గోవింద మోహన్, సిహెచ్. విజయ్‌శేఖర్,ఈఈ వై.వి కిషోర్ బాబుజి, ఎస్.ఈ పి.భరతరత్నం, పంచాయతీరాజ్ ఎస్.ఈ ఎంవి రమణమూర్తి,, నీటి యజమాన్య సంస్థ జిల్లా పిడి కే.వెంకటసుబ్బారావు, భూగర్భ జలశాఖ ఇన్చార్జి డిడి సిహెచ్.వెంకటరావు, సీడాప్ జేడీఎం కె.పార్థసారథి, ఏపీఎస్పిడిసిఎస్డీవో ఎన్.జితేంద్ర, పాల్గొన్నారు.

## మున్సిపల్ స్పిరుచుయల్ సెంటర్‌ను వినియోగించుకోవాలి

**– ఎమ్మెల్యే అంజిబాబు చే రూ.25 లక్షల చెక్కు అందజేత**



**భీమవరం,మేజర్‌న్యూస్ :** భీమవరం శివరావు పేటలోని దంతులూరి నారాయణరాజు మున్సిపల్ లైబ్రరీ, స్పిరుచుయల్ సెంటరుకు కెనరా బ్యాంక్ సిఎస్ఆర్ ప్రోగ్రాం కింద రూ 25 లక్షలు మంజూరు చేయడం అభినందనీయమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం మున్సిపల్ లైబ్రరీకి ఎమ్మెల్యే రూ 25 లక్షల చెక్కును అందించారు. నూతన సదుపాయాలతో నిర్మితమవుతున్న ఈ సెంటర్ ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని, పుస్తక పఠనంపై ఆసక్తి పెంచడానికి పుస్తకాలు చదవడానికి పాఠకులు తప్పనిసరిగా గ్రంథాలయాలను అనుసరిస్తారని అన్నారు. కెనరా బ్యాంక్ సిఎస్ఆర్ ప్రోగ్రాం ద్వారా రూ 25 లక్షలను మంజూరు చేయడం శుభ పరిణామమని అన్నారు.

కార్యక్రమంలో బ్యాంక్ ఎండీ సీఈవో కే సత్యనారాయణ, డీజీఎం ఎం మాధవరావు, ఏజీఎం పవన్ కుమార్, బ్రాంచ్ మేనేజర్ కాశీ విశ్వనాథ్, డిఎన్ రాజు, భారత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంచార్జ్ మంత్రికి స్వాగతం పలికిన విప్ నాయకర్




**భీమవరం/నరసాపురం, మేజర్ న్యూస్:** జిల్లా ఇన్చార్జి మంత్రి, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మంగళవారం భీమవరం చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత శాఖపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడినాయకర్ మనోహర్‌కు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు మైల వసంతరావు, వలవల నాని, కోటిపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి నిర్వహించిన సమీక్షలో నాయకర్ పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం పై వైసీపీ నేతల దుష్ప్రచారం మానుకోవాలి

**– ధ్వజమెత్తిన ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై వైసీపీ నాయకులు దుష్ప్రచారం మానుకోవాలని ఆర్టిసి విజయవాడ జోన్ 2 చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పలనాయుడు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఇటీవలే జమ్ము కాశ్మీర్ లో పాకిస్తాన్ ఉగ్రవాదులు హిందూ మతాన్ని టార్గెట్ చేసి పొల్పడిన దాదుల గురించి ఆంధ్ర రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మాట్లాడితే, ముస్లిం సమాజాన్ని కించపరిచారని నీచంగా వైసిపి నాయకులు ప్రచారం చేస్తున్నారని, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ తరపున ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. పాకిస్తాన్ ప్రేరేపిత ముస్లిం ఉగ్రవాదులు వేరు, ముస్లిం సమాజం వేరు. ఆ విషయాన్ని భారతదేశంలో ఉన్న ప్రతి భారతీయుడు అర్థం చేసుకున్నారు. 2018లో కాకినాడలో మైనారిటీ, రెల్లి వర్గాల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో పవన్ కళ్యాణ్ మైనార్టీలకు మెరుగైన గుర్తింపును, జనసేన పార్టీలోనే కాకుండా భవిష్యత్తులో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న వారికి తగినంత గుర్తింపును అందిస్తామని ఆనాడే హామీ ఇచ్చారన్నారు. అటువంటి మా నాయకుడి మీద వైసిపి నాయకులు విష ప్రచారాలు చేసి ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వాడుకుంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

## నేడు శాంతినగర్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఈనెల 7వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు శాంతినగర్ సబ్ స్టేషన్ పరిధిలోని 11 కెవి విద్యానగర్ ఫీడర్‌కు వార్షిక మరమ్మతుల నిమిత్తం కరెంట్ నిలిపివేయబడునని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఆపరేషన్ కె.ఎం. అంబేద్కర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కనుక విద్యానగర్,పిరంగాల దిబ్బ,ఆదర్శనగర్ ప్రాంతాలకు కరెంట్ అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఈ ప్రాంతాల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## జీవో నెం.77 రద్దు చేయాలంటూ ఎబివిపి ఆందోళన



భీమవరం,మేజర్ న్యూస్ : పీజీ విద్యార్థులకు నష్టాన్ని కలిగిస్తున్న జీవో నెంబర్ 77 ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఎబివిపి) భీమవరం ప్రకాశం చౌక్‌లో మంగళవారం నిరసన నిర్వహించింది. 2020లో ప్రవేశపెట్టిన జీవో నెం.77 వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ రావడం లేదు అని. దీనివల్ల వారు పీజీ విద్యను కొనసాగించలేని పరిస్థితి ఏర్పడిందని ఎబివిపి భీమవరం విభాగ కన్వీనర్ కాయిత డిన్ను చందు తెలిపారు. ఇకపై ఐ సెట్ పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో , జిల్లా కన్వీనర్ రాయి వెంకట్, పాట్న కార్యదర్శి రత్నాల జగదీష్, సహాయ కార్యదర్శి సాయి కృష్ణ, సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 11న రామచంద్రపురంలో జాబ్ మేళా

**– పలు కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు**

**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** రాష్ట్రకార్మిక శాఖ మంత్రి వాసం శెట్టి సుభాష్ ఆధ్వర్యంలో రామ చంద్రపురంలోని ఉపాధిభవన్లో ఈనెల 11న (ఆదివారం) ఉదయం 9:30 గంటలకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈజాబ్ మేళాకు టెన్త్, ఇంటర్, డిగ్రీ, ఐటిఐ, డిప్లొమా చదివిన 18 నుండి 26 సంవత్సరాల లోపు అభ్యర్థులు అర్హులు.

ఇంటర్వ్యూలో ఎంపికైన వారు శ్రీసిటీ, తడ, తిరుపతిలో పనిచేసే విధముగా Rs.14,800 నుండి Rs.17,600 వరకు జీతం, షిఫ్ట్ సమయంలో భోజన, రవాణా సదుపాయంతో బ్లూ స్టార్, కోల్గేట్, డైకిన్, పానాసోనిక్, NS ఇన్స్ట్రుమెంట్స్, ఏషియన్ ఆటో పార్ట్స్ వంటి సుమారు 6 కంపెనీలలో ప్రొడక్షన్ ఆపరేటర్లుగా పని చేయాల్సి ఉంటుంది. అలాగే టెన్త్, ఇంటర్, డిగ్రీ, ఐటిఐ డిప్లొమా, బీటెక్ చదివిన 18 నుండి 35 సంవత్సరాల లోపు పురుష అభ్యర్థులకు రూ.15,000 నుండి రూ.20,000 జీతం, ఉచిత వసతి మరియు షిఫ్ట్ సమయంలో భోజన, రవాణా సదుపాయంతో అనంతపురం జిల్లా పెనుగొండలో పని చేసే విధముగా కియా మోటార్స్‌లో ప్రొడక్షన్ మరియు క్వాలిటీ డిపార్ట్మెంట్‌లో ఆపరేటర్‌లుగా పనిచేయుటకు కావలెను.అలాగే ఐటిఐ ఫిట్టర్, డిప్లమా ఇన్ మెకానికల్, కెమికల్, ఎలక్ట్రానిక్స్, ఇంటర్, బీవి, బీకాం చదివిన 18 నుండి 25 పురుష అభ్యర్థులకు, బీఎస్సీ, ఎంఎస్సీ కెమిస్ట్రీ చదివిన 18 నుండి 25 సంవత్సరాల లోపు అభ్యర్థులకు హైదరాబాద్‌లో పని చేయు విధముగా రూ.1.6 లక్షల నుండి 2.8 లక్షల వార్షిక వేతనంతో హెటిరో లాబ్స్ నందు జూనియర్ ఆపరేటర్/కెమిస్ట్/ఇంజనీర్/ట్రైనీ ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని మంత్రి సుభాష్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 95154 81671లో సంప్రదించాలని కోరడమైనది.

# అభయాంజనేయ స్వామి ఆలయంలో భోజనశాల నిర్మాణం





**- ఎంపీ నిధులు రూ.35 లక్షలు కేటాయింపు**

**- ఎమ్మెల్యే చింతమనేనితో కలిసి ఎంపీ పుట్టా మహేష్ ప్రత్యేక పూజలు**

**పెదపాడు,మేజర్ న్యూస్ :** భక్తుల విజ్ఞప్తి మేరకు అభయాంజనేయ స్వామి ఆలయంలో భోజనశాల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించినట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. పెదపాడు మండలం అప్పన్నవీడులో కొలువైన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయాన్ని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌తో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మంగళవారం సందర్శించారు. అభయాంజనేయ స్వామి వారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు ఎంపీ , ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం ఆలయ పండితులు స్వామివారి ప్రసాదాలను ఎంపీ మహేష్ కుమార్, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కు అందజేశారు. అనంతరం ఆలయం సమీపంలో భోజనశాల నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని ఎమ్మెల్యేతో కలిసి ఎంపీ సందర్శించారు. భక్తులకు అన్నదానం నిర్వహించడానికి వీలుగా భోజనశాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని భక్తులు విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తన ఎంపీ నిధుల నుంచి రూ.35 లక్షలు భోజనశాల నిర్మాణానికి కేటాయిస్తున్నట్లు భక్తుల హర్షధ్వానాల నడుమ ప్రకటించారు. సాధ్యమైనంత త్వరగా టెండర్ ప్రక్రియ పూర్తి చేసి భోజన శాల నిర్మాణ పనులు ప్రారంభిస్తామని ఎంపీ స్పష్టం చేశారు. భోజనశాలకు సౌర శక్తితో విద్యుత్, ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఎంపీ తెలిపారు. ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సార్వత్రిక ఎన్నికల ప్రచారాన్ని అభయాంజనేయ స్వామి ఆలయం నుంచి ప్రారంభించి భారీ మెజారిటీతో ఘనవిజయం సాధించారని తెలిపారు. అలాగే దెందులూరు నియోజకవర్గంలో ఎంపీ నిధుల నుంచి తొలి అభివృద్ధి పనులను అభయాంజనేయ స్వామి ఆలయం నుంచి ఎంపీ కుమార్ ప్రారంభిస్తున్నారని, దీనికి ఎంపీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. భోజనశాలతో పాటు ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రభాకర్ తెలిపారు. అనంతరం భక్తులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గారపాటి రామసీత, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎంపీ పుట్టా మహేష్

**- సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశం**





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మంగళవారం ఉదయం స్థానిక క్యాంపు కార్యాలయంలో పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలకు అందుబాటులో ఉన్నారు. ఈ సందర్భంగా ఆయ గ్రామాల నుంచి తరలివచ్చిన ప్రజల నుంచి ఎంపీ మహేష్ కుమార్ అర్జీలు స్వీకరించారు. పలువురు వ్యక్తిగత, మరికొందరు సామాజిక సమస్యలపై ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు వినతి పత్రాలు అందజేశారు. ప్రజల నుంచి తనకు వచ్చిన అర్జీల తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎంపీ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. నిధులతో సంబంధం ఉన్న సమస్యల పరిష్కారానికి అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదన నివేదిక పంపించాలని ఎంపీ మహేష్ కుమార్ అధికారులకు సూచించారు.

## కృష్ణుని ఆలయానికి ఎమ్మెల్యే బొలిశెట్టి రూ.1లక్ష విరాళం



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** తాడేపల్లిగూడెం మండలం పట్టింపాలెం గ్రామంలో నిర్మిస్తున్న శ్రీకృష్ణుని ఆలయానికి శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ లక్ష రూపాయలు విరాళాన్ని అందజేశారు. కృష్ణుని ఆలయ నిర్మాణానికి గ్రామస్తులు కూడా ముందుకు రావాలని ఎమ్మెల్యే కోరారు. పట్టింపాలెం గ్రామ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఆదర్శ గ్రామంగా పట్టంపాలెం గ్రామాన్ని తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు అడపా ప్రసాద్,సర్పంచ్, బొనిగే పోతన అంజన వాసు,ఎంపీటీసీ. జాంపల్లి సత్యవతి,నాయుడు శ్రీను, పాలూరి వెంకటేశ్వరరావు,బలుసు లక్ష్మణరావు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు పాలకొల్లు, భీమవరంలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు

**- హాజరు కానున్న కేంద్ర మంత్రి వర్మ ,**

**ఇన్చార్జి మంత్రి రవికుమార్**



**భీమవరం,మేజర్ న్యూస్ :** పలు అభివృద్ధి పనులకు బుధవారం జరిగే శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి,జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొననున్నట్లు జిల్లా సమాచార శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. రేపు 7వ తేదీ బుధవారం కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి ,జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఉదయం ఏడున్నర గంటలకు గుంటూరు జిల్లా తాడేపల్లి నుండి బయలుదేరి పాలకొల్లు చేరుకుంటారు. అనంతరం ఉదయం 10 గంటలకు పాలకొల్లు పట్టణం 26వ వార్డులో బెజవాడ కోడు పై వంతెన నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేస్తారు. ఉదయం 10.30 గంటలకు యలమంచిలి మండలం కొంతేరు గ్రామంలో ఆవ మీడియం డ్రైన్ పై గ్రావెల్ రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం ఉదయం 11.30 గంటలకు పాలకొల్లు రూరల్ గ్రామం నాగరాజు పేటలో 33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభోత్సవ చేసిన అనంతరం, అక్కడే ప్రజలతో సమావేశం అవను న్నారు. పాలకొల్లు మున్సిపల్ అతిథి గృహంలో భోజనం అనంతరం బయలుదేరి మధ్యాహ్నం 1.45 గంటలకు భీమవరం చేరుకుంటారు. అనంతరం భీమవరం విద్యుత్ శాఖ సర్కిల్ ఆఫీస్ రెండో అంతస్తు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం మధ్యాహ్నం రెండు గంటలకు భీమవరం కలెక్టరేట్ నందు నిర్వహించనున్న డిడిఆర్‌సి సమా వేశంలో పాల్గొననున్నారని జిల్లా సమాచారశాఖ ఆ ప్రకటనలో తెలిపింది.

## బిజెపి నేత రాముకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు,ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మారంపూడి రాము జన్మదినం సందర్భంగా సీతారాంపురం వారి స్వగృహం నందు మంగళవారం ఆ పార్టీ నాయకులు సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీలో మరింత ఉన్నత స్థానానికి అభివృద్ధి కావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంమారు బోయిన రామాంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పులపర్తి వెంకటేశ్వరరావు, మాజీ మండల అధ్యక్షులు మునికోటి వెంకటేశ్వరరావు,సీనియర్ నాయకులు డాక్టర్ ఇలపకుర్తి ప్రకాష్,పట్టణ అధ్యక్షులు రావూరి ప్రసాదు, గవర్నమెంట్ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ ఎనుముల సతీష్,బాల వెంకటేశ్వర్లు, కిషోర్, రవి కిరణ్,ప్రధాన కార్యదర్శులు విశ్వ ప్రతాప్, సత్య భారత్ తదితరులుపాల్గొన్నారు.

## వైసిపి నేత స్టాలిన్‌కు శుభాకాశంక్షలు తెలిపిన నాయకులు




**యలమంచిలి,మేజర్ న్యూస్:** మండల వైఎస్.ఆర్.సి.పి అధ్యక్షులుగా నాయమితులైన ఉచ్చుల స్టాలిన్‌ను పలువురు వై.సి.పి. నాయకులు మంగళవారణ మర్యాద పూర్వకకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వారిలో వై.ఎస్.ఆర్.సి.పి జిల్లా కార్యదర్శి దేవరాజేష్, జిల్లా ఉపాధ్యక్షులు జోగాడా ఉమామహేశ్వరరావు, నున్సిపల్ విభాగం అధ్యక్షులు జోగి వెంకటేశ్వరరావు, మామిడిచెట్టి చిట్టిబాబు, వీరా మల్లికార్జునుడు, బుంగ జయరాజు, వడ్లపాటి సురేష్, తొండా శ్రీను, బొంతు నరసింహారాజు, కెల్లాపెద్ది రాజు, ఉండ్రాజవరపు రవి, పాలపర్తి కృపానాధ్ తరులున్నారు.

## ధాన్యం దిగుమతులలో జాప్యం జరగకూడదు

**- రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డా.మనజీర్ జిలాని**



**పెంటపాడు,మేజర్ న్యూస్ :** మిల్లుల వద్ద ధాన్యం లోడులు దిగుమతుల్లో ఎటువంటి జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తిచేయాలని రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూల్ అన్నారు. మంగళవారం పెంటపాడు మండలం ఆకుతీగలపాడు విజయ కృష్ణ రైస్ మిల్లు, దర్శిపర్రు రైతు సేవా కేంద్రాలను రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఎండి డాక్టర్ మనజీర్ జిలాని సామూల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మిల్లుల వద్ద ధాన్యం లోడులు వెంటనే దిగుమతి చేసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని త్వరితగతిన బియ్యం డెలివరీలు పూర్తి చేయాలని ఆవేశించారు. దర్శిపర్రు రైతు సేవా కేంద్రాన్ని సందర్శించిన సందర్భంలో సాగు వివరాలు, ధాన్యం వివరాలు, గోనే సంచుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు సరిపడా గోనెసంచులను ఇస్తామని, రైతులు అధైర్యపడవలసిన అవసరం లేదని, రైతులు వద్ద ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం సహాయ సహకారాలను అందజేస్తుందని తెలిపారు. రైతులకు ఎటువంటి సమస్యలు ఉన్న సంబంధిత రైతు సేవా కేంద్రం సిబ్బందికి గాని, మండల స్థాయి కమిటీకిగానీ, జిల్లా కంట్రోల్ రూమ్ నెంబర్ 8121676653లకుగాని తెలియజేసి పరిష్కరించుకోవాలని తెలిపారు.ఈ సందర్భంలో తాడేపల్లిగూడెం ఆర్డిఓ కతీబ్ కౌసర్ భానో,సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ టి శివరామ ప్రసాద్, ఇన్చార్జి తహసిల్దార్ సీతా రత్నం, ఎంఏఓ, తదితరులు ఉన్నారు.